క్లుప్తంగా

బాక్స్ డ్రైనేజీ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పట్టణంలో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న బాక్స్ డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాకి చెరువు అలుగు ప్రారంభం నుంచి నక్క వాగు వరకు నిర్మిస్తున్న డ్రైనేజీ పనులు దాదాపు పూర్తి కావచ్చాయని తెలిపారు. మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్‌లో రాణిస్తున్న విద్యార్థులు



సర్టిఫికెట్లను చూపుతున్న విద్యార్థులు

హత్నూర(సంగారెడ్డి): సిరిపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్‌లో రాణించడం హర్షించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అన్నారు. పాఠశాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు ఆదివారం లక్డారంలో వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఇండియా, గ్రాండ్ మాస్టర్ పోచయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బెల్ట్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. ఈ సందర్భంగా అందరూ ఎల్లో బెల్ట్ నుంచి బ్రౌన్ బెల్ట్ వరకు సాధించారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు సత్యం వారిని అభినందిస్తూ సోమవారం ప్రశంసా పత్రాలను అందజేశాడు.

క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి



వాలీబాల్ కిట్లను పంపిణీ చేస్తున్న ప్రవీణ్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని బీఆర్ఎస్ యువ నాయకుడు ప్రవీణ్‌రెడ్డి అన్నారు. సోమవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీ యువకులకు వీవీఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆయన వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక, శారీరక ధృడత్వం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, సత్యనారాయణ, వెంకట్, వర్మ, భవనంద్, మల్లేశ్, రాజశేఖర్, గణేష్, నవీన్ పాల్గొన్నారు.

26న సైన్స్ ఫెయిర్



సైన్స్ ఫెయిర్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న డాక్టర్ శివబాబు తదితరులు

జహీరాబాద్ టౌన్: ఈ నెల 26న గ్రామిక విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ శివబాబు పేర్కొన్నారు. సోమవారం సైన్స్ ఫెయిర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ గురించి పాఠ్యపుస్తకాలలో చదవడం మాత్రమే కాదని సైన్స్ గురించి విద్యార్థుల్లో అవగహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని పాఠశాలల విద్యార్థులు వీలైన నమూనాలను ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామిక్ విజ్ఞాన కేంద్రం నిర్వహణ సభ్యులు వెంకటేశం, వలి, ప్రతాప్ కుమార్, రామచంద్రయ్య, శేఖర్, చంద్రయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

వైభవంగా మల్లికార్జున స్వామి వసంతోత్సవం



దేవతామూర్తుల విగ్రహాలకు స్నానాలు చేయిస్తున్న అర్చకులు, ఆలయ సిబ్బంది

పటాన్‌చెరు టౌన్: బీరంగూడ గుట్టపై శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయంలో మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా సోమవారం వసంతోత్సవంను ఆలయ ఇన్‌చార్జి ఈఓ శశిధర్, ఆలయ కమిటీ చైర్మన్ ఏనుగు తులసిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయం నుంచి దేవతల విగ్రహాలను పల్లకిపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీధర్, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్



మాట్లాడుతున్న బండి సంజయ్

పటాన్‌చెరు టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధమయ్యారని, సీఎం కేసీఆర్ డిప్రెషన్‌లోకి వెళ్లి ఏది పడితే అది వాగుతున్నాడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. జహీరాబాద్ అసెంబ్లీ బర్దిపూర్ ఆశ్రమానికి వెళ్తున్న బండి సంజయ్‌ను సోమవారం పటాన్‌చెరు మండలం ముత్తంగి రింగ్ రోడ్డు వద్ద బీజేపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడుతూ.. అభివృద్ధి ఎజెండాతో బీజేపీ ముందుకు వెళ్తే, బీఆర్ఎస్ మోదీని తిట్టడం, కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. బీఆర్ఎస్ నియంత పాలనను ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదని జోస్యం చెప్పారు. తెలంగాణ సెంటిమెంట్‌తో 1400 మంది ఉసురు పోసుకున్న పార్టీలు బీఆర్ఎస్, కాంగ్రెస్సేనని మండిపడ్డారు. శివరాత్రి పేరిట పటాన్‌చెరు ఎమ్మెల్యే హంగూ ఆర్భాటాలు చేసి సినిమా పాటలు పాడించి హిందూ ధర్మాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. అనంతరం బండి సంజయ్‌ను జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్, నాయకులు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ రాజు, గోపాల్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేయాలి



యువజన కాంగ్రెస్ నేతలతో సమావేశమైన సురభి ద్వివేది

జహీరాబాద్: బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని యువజన కాంగ్రెస్ విభాగం రాష్ట్ర ఇన్‌చార్జి సురభి ద్వివేది సూచించారు. సోమవారం జహీరాబాద్‌లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఉదయ్ శంకర్‌పాటిల్, నియోజకవర్గం అధ్యక్షుడు నరేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి ద్వివేది మాట్లాడుతూ గ్రామంలో ప్రతి బూత్ నుంచి మొబయిల్ యాప్ ద్వారా ఐదుగురిని సమోదు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నల్ల ప్రతాప్‌రెడ్డి, శివ రాథోడ్, కార్యదర్శులు జయారెడ్డి, సంతోష్, రాకేష్ శెట్కార్, శ్రీకాంత్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్‌శంకర్ పాటిల్, నరేష్‌గౌడ్, జహీర్, వజాహిద్, అక్షయ్‌జాడె, మల్లికార్జున్, రాజు, ఇంద్రసేన పాల్గొన్నారు.

బండి సంజయ్‌కు ఘన సన్మానం



బండి సంజయ్‌ని సన్మానిస్తున్న శివరాజ్ పాటిల్

సదాశివపేట (సంగారెడ్డి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జహీరాబాద్ నియోజకవర్గంలోని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో జరుగుతున్న శత జయంతి ఉత్సవాలకు వెళుతుండగా సోమవారం సదాశివపేట పట్టణ ఎస్ఎన్ హోటల్ వద్ద బీజేపీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. జిల్లా అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు శివరాజ్ పాటిల్, మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ కో కన్వీనర్ సంగమేశ్వర్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నియోజకవర్గ కో కన్వీనర్ సత్యనారాయణ శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్



టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్న దృశ్యం

జోగిపేట(అందోల్): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే టాలెంట్ టెస్ట్‌లు ఉపయోగపడుతాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేశ్ అన్నారు. సోమవారం జోగిపేటలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపైనే నిరంతరం తాము పోరాటాలు చేస్తున్నామని, మరోవైపు విద్యార్థులను చైతన్యవంతులను చేసే విధంగా టాలెంట్ టెస్టులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు శైలేష్, కార్యదర్శి రేణు కుమార్, శ్రీను, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని మండల విద్యాధికారి బస్వరాజ్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చదువుల్లో పోటీ పెరిగిందని, తరుచూ టాలెంట్ పరీక్షలు రాస్తూనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివబాబు, గాంధీ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, వర్ధన్, మల్లేశ్, ఆతీక్, మైపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండాపూర్(సంగారెడ్డి): పదోతరగతిలో మంచి మార్కులు సాధించాలనే ఉద్దేశ్యంతో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని మండల విద్యాధికారి నర్సింలు తెలిపారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని శ్రీ తేజ, రాయల్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ తేజ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేస్తూనే మరోవైపు విద్యార్థులను చైతన్యవంతం చేసే విధంగా వాళ్లకు టాలెంట్ టెస్టులను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఐఐటి చుక్కా రామయ్య తయారు చేసిన ఈ టాలెంట్ టెస్ట్ పేపర్ విద్యార్థులకు ఉపయోకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు పుండలిక్, పాండు, సంతోష్, పాషా, వీరేశం, రోజా కళాశాలల అధ్యాపకులు తదితరులున్నారు.

20 నుంచి తపాలాశాఖ స్పెషల్ డ్రైవ్

సంగారెడ్డి టౌన్: తపాలా శాఖ ఈనెల 20 నుంచి 24వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి డివిజన్ తపాలా శాఖ మండలాధికారి ఎస్‌వీఎల్ఎన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తపాలా శాఖలో గల వివిధ పథకాలపై కేంద్ర ప్రభుత్వం భారీగా వడ్డీ రేట్లు పెంచిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకుల్లో కంటే పోస్ట్ ఆఫీసులో చిన్న మొత్తాల పొదుపు పథకాలపై అధిక వడ్డీ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. చిన్న మొత్తాల పొదుపు పథకాలలో కాల పరిమితి డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, సుకన్య సమృద్ధి అకౌంట్, సీనియర్ సిటిజన్ స్కీమ్, కిసాన్ వికాస్ పత్ర, మంత్లీ ఇన్కమ్ స్కీమ్ తదితరాలు ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తించే ప్రభుత్వ బీమా పథకంలో పట్టభద్రులను అర్హులుగా చేర్చారని పేర్కొన్నారు. వీటితో పాటు రూ.396, రూ.258లకే ప్రమాద బీమా తపాలా శాఖ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని, మరిన్ని వివరాలకు దగ్గరలో గల పోస్ట్ ఆఫీసులో సంప్రదించాలని ఆయన తెలిపారు.

కేంద్రప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని బీజేపీ నాయకులు, ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి కోరారు. మాద్వార్‌లో సోమవారం ప్రజాగోస.. బీజేపీ భరోసాలో భాగంగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. అనంతరం దుర్గాభవానీమాత జాతరలో పాల్గొన్నారు. మండల బీజేపీ అధ్యక్షుడు శేరి రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు పత్తిరి రామకృష్ణ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మునిపల్లి(అందోల్): క్వింటాల్ పత్తి పంటకు మద్దతు ధర రూ.16.350 ప్రకటించి, సీసీఐ ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్దలోడి బస్వరాజ్ పటేల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి పంటకు మార్కెట్లో ధర లేకపోవడం, సీసీఐ ప్రారంభించక పోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట దిగుబడి కోసం పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితిలేదన్నారు. ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు

కొండాపూర్(సంగారెడ్డి): అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం సంగారెడ్డి ఏరియా కార్యదర్శి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డిలో ఇండ్లు లేని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బలా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉందన్నారు. నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయకుండా అధికార పార్టీ నాయకులకు మాత్రమే మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. ఇండ్లు లేక అనేకమంది పేదలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుపేదలను గుర్తించి, పెండింగ్‌లో ఉన్న రాజీవ్ గృహకల్ప ఇళ్లను పేదలకు అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గహకల్ప లబ్ధిదారులు రాములు, షబ్బీర్, రాము, ఎల్లమ్మ, మల్లమ్మ, సుల్తానా, రాజీవ్ బేగం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **27మందికి కోవిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం 27మదికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్యసిబ్బంది మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు 23 మందికి నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

◆ **కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి**



జిన్నారం(పటాన్‌చెరు): రెండో విడత కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జంగంపేట సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ వెంకటేశ్ గౌడ్ అన్నారు. సోమవారం జంగంపేటలో కంటివెలుగు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి ఈ శిబిరం వరం లాంటిదన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటివెలుగుకు అర్హులేనన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు దుర్గయ్య, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ముగిసిన శివరాత్రి ఉత్సవాలు**

మునిపల్లి(అందోల్): మహాశివరాత్రి ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. బుదేరా గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంభ మల్లికార్జునస్వామి దేవాలయంలో దేవతామూర్తులకు ఆలయ పూజారి అయ్యప్పస్వామి అమవాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళసంగ్యం గ్రామ శివారులో చిన్న ఏడుపాయల దుర్గమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతారం జీవన్ముక్త సంస్థానంలో పాండురంగ విఠలేశ్వర, రుక్మాబాయి దేవతామూర్తులతో పాటు జీవన్ముక్త మహరాజ్‌కు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మక్తక్యాసారం ఆత్మానందాశ్రమంలో శ్రీ పరమహంస పరివ్రజకాచార్య మదనాంద సరస్వతి స్వామి, శ్రీభగవద్భక్త పరాగ పూజ్య పాద గురు రాజయోగి వెంకటస్వామి, గురుమూర్తులకు ఆత్మానందాశ్రమ శిష్యబృందం పూజలు నిర్వహించారు.

◆ **వీరభద్రేశ్వర ఆలయంలో పూజలు**

రాయికోడ్(అందోల్): రాయికోడ్‌లోని వీరభద్రేశ్వర ఆలయంలో అమావాస్య సందర్భంగా సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, అలంకరణ పూర్తి చేసి ఆలయ పురోహితులు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పురోహితులు కృష్ణ, శివకుమార్, రుద్రయ్య స్వామి, మల్లు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

◆ **దరఖాస్తుల ఆహ్వానం**

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్‌లోని టీటీడబ్ల్యూఆర్‌జేసీ బాలికల కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మొగుడంపల్లి ట్రైబల్ గురుకుల సమన్వయకర్త కల్యాణి తెలిపారు. డిగ్రీ, పీజీ చదివిన వారు దరఖాస్తులకు అర్హులన్నారు. రాజేంద్రనగర్‌లోని ప్రాంతీయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొవాలని కోరారు.

అభివృద్ధిలో తెలంగాణకు సాటి లేదు

నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంగ్టి(నారాయణఖేడ్): అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వానికి సాటి లేదని ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. కంగ్టి మండలంలోని తడ్కల్‌లో రూ.1.05 కోట్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ‘మన ఊరు, మన బడి’ కార్యక్రమంలో భాగంగా భవన, భోజనశాల నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్యం, రోడ్డు రవాణాతో పాటు వ్యవసాయం, పారిశ్రామిక రంగం, టెక్నాలజీల్లోను తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందన్నారు. జమ్గి(కే)లో సీసీ రోడ్డు నిర్మాణానికి, తడ్కల్‌లో రూ.25లక్షలతో సీసీ రోడ్డుకు ఆయన భూమిపూజ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయకర్త కోట ఆంజనేయులు, ఆత్మ డైరెక్టర్ రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు గంగారాం, మండల కో ఆప్షన్ అహ్మద్, సర్పంచ్ మనోహర్, ఉపసర్పంచ్ సాజిద్, వెంకట్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, దత్తు సేట్, రాజుపటేల్, అంబాజీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జాగరణ పేరుతో దేవుళ్లను కించపరచడం బాధాకరం

మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్



మాట్లాడుతున్న నందీశ్వర్ గౌడ్

పటాన్‌చెరు టౌన్: జాగరణ పేరుతో సినిమా పాటలు పాడించడం దేవుళ్లను కించపరచడమేనని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ అన్నారు. శివరాత్రి పేరిట కొందరు నాయకులు రాజకీయాలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దీన్ని బీజేపీ ఖండిస్తుందన్నారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు...కంటోన్మెంట్‌లో జరిగే ఉప ఎన్నికల్లో గెలిచేదెవరో మీరే చూస్తారన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే, అతడి సోదరుడు పాటి గ్రామ సమీపంలో అసైన్డు భూమిని, బీరంగూడ భ్రమరాంబికా మల్లికార్జున ఆలయ భూములు, రాములవారి భూమి విషయంలో అక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బండి సంజయ్ నాయకత్వంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

ఫిబ్రవరి 24నుంచి మూడు రోజులపాటు ఎల్లమ్మ మహాజాతర అమ్మవారికి బోనాలు, ఊరేగింపుతో పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జాతర సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు హాజరై అమ్మవారి ఆశీస్సులు, ప్రసాదం తీసుకోవాలని కోరారు. రూ.25 లక్షలతో అమ్మవారికి చేయించిన బంగారు పాదాలు, చెవులు, ముక్కు ఆభరణాలను గవర్నర్ తమిళిసై అలకరింస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది



నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్, ఆర్డీఓ రమేశ్‌బాబు

రాయికోడ్(అందోల్): కర్చల్ గ్రామంలో ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధమై, నష్టపోయిన నిర్మలమ్మ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్‌లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆదేశాల మేర బాధిత కుటుంబాన్ని సోమవారం వారు పరామర్శించారు. రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇంటిని మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. జహీరాబాద్ ఆర్డీఓ రమేష్‌బాబు, తహసీల్దార్ ప్రభు నిర్మలమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కాలిపోయిన ఇంటిని పరిశీలించి తక్షణ సాయంగా రూ.5 వేల నగదు, నిత్యవసర వస్తువులను అందజేశారు. సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్ రూ.5 వేల చెక్కును ఆమెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ సిద్ధప్ప పాటిల్, ప్రజాప్రతినిధులు, నాయకులు చంద్రశేఖర్, తుకారామ్, శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

26న దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ సభ



గోడ పత్రికను ఆవిష్కరించిన కురుమ సంగం నాయకులు

సంగారెడ్డి టౌన్: 26న జరిగే దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని సోమవారం గోకుల్ ఫంక్షన్ హాల్లో విగ్రహ ప్రతిష్ఠ, కురుమ సంఘం హాస్టల్ భవనానికి భూమి పూజ సన్నాహక సమావేశం డాక్టర్ శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పుష్ప నాగేశ్, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ హాజరయ్యారు. ఆదివారం సంగారెడ్డిలో జరిగే కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర నాయకులు సాయి కుమార్, దాసుగారి కిష్టయ్య, కురుమ సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి, మానయ్య, నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది శ్రీకాంత్, ప్రవీణ్ జిల్లా యువత అధ్యక్షుడు, దశరథ్, గోకుల్ కృష్ణ కోశాధికారి, డైరెక్టర్లు, భూమయ్య, నాగేష్ లాడే మల్లేశం, కౌన్సిలర్ ప్రదీప్, సత్యం, కురుమ సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోసాయిపల్లిలో మహాదేవుని జాతర



రథం లాగుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండలం గోసాయిపల్లిలో మహాదేవుని జాతర ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి స్వయంగా రథం లాగి ఊరేగించారు. అగ్నిగుండం, తదితర కార్యక్రమలు చేపట్టారు. భక్తులు మహాదేవున్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంసింగ్, ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, సర్పంచ్‌లు సాయగౌడ్, కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంజీవరావు, మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, నాయకులు యాదవరావు పాల్గొన్నారు.

అలరించిన కుస్తీ పోటీలు

మహాదేవుని జాతర నేపథ్యంలో గోసాయిపల్లిలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీల్లో విజేతకు గ్రామ ప్రముఖులు ధనరాజ్‌గిరి, సర్పంచ్ సాయగౌడ్‌లు 11 తులాల వెండి కడెం అందజేశారు.

మత సామరస్యానికి ప్రతీక ఉర్సు

ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్



ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్

వట్‌పల్లి(అందోల్): మత సామరస్యానికి ఉర్సు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. వట్‌పల్లిలో వెంకటఖ్వాజా దర్గాలో నిర్వహించిన ఉర్సు ఉత్సవానికి సోమవారం ఆయన ప్రత్యే ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ట్రస్టు సభ్యులు ఘనంగా సత్కరించారు. జెడ్పీ చైర్మెన్ పి.మంజుశ్రీ, ట్రస్టు ఉపాధ్యక్షుడు రాములు చిస్తీ, సర్పంచ్ సురేఖ, డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ధి రెడ్డి, సర్పంచ్ ఖయ్యుం, రైతుబంధు అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎం ప్రత్యేక ప్రార్థనలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా దర్గాను దర్శించుకున్నారు. కూతురు త్రిషదామోదర్‌తో గంధం మోసుకొచ్చారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి, యువజన విభాగం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంగారెడ్డి, నాయకులు వెంకట్‌పాటిల్, విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.



కూతురు త్రిషతో ప్రార్థనలు చేస్తున్న దామోదర రాజనర్సింహా